నేటి దినపత్రిక
సూర్య
www.surya.com
శుక్రవారం
19 జులై
2024
పేజీలు 8
అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్



# అమరావతి చుట్టూ.. 'రియల్' ప్లాన్!

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్రమోదీతో పాటు.. కేంద్రమంత్రులను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. ప్రధానంగా రాజధాని అమరావతి విషయమై చర్చించారు. ఆ వెంటనే అమరావతికి రింగ్ రోడ్ మంజూరైపోయింది.. వేల కోట్లతో కేంద్రం నిర్మిస్తుంది. దాని వల్ల అమరావతి దాదాపుగా రాష్ట్రం నలు మూలలకు అందుబాటులోకి వచ్చేసినట్లే అంటూ కథనాలు వచ్చేశాయి. నిజంగా కేంద్రం అమరావతికి రింగ్ రోడ్ మంజూరు చేసి, నిర్మాణం చేపడితే సంతోషమే. రాజధాని అమరావతి అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం అందుకు అనుగుణంగా ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్తున్నట్లు అర్థమవుతోంది. నగరం అభివృద్ధికి ముందుకు రోడ్లు ఎంత ముఖ్యమనేది నిపుణుల మాట అందుకు తగ్గట్లుగానే శరవేగంగా రింగురోడ్డు శాంక్షన్ చేయించుకుంది రాష్ట్ర ప్రభుత్వం.

## బాబు ముందడుగు..



- పడిపోయిన రియల్ ఎస్టేట్‌కు జీవం పోసేందుకు ప్రయత్నాలు
- రింగురోడ్డు ప్రకటన వెనుక కారణమదే..?
- అనుకూల మీడియాలో కథనాలు

### రాజధాని అభివృద్ధే లక్ష్యంగా...

నేటిదినపత్రిక సూర్య బ్యూరో, గుంటూరు

అయిదేళ్లుగా అమరావతి రియల్ ఎస్టేట్ పడుకుంది. కోట్లకు కోట్లు పెట్టిన పెట్టుబడి అలా ఉండిపోయింది. ప్రభుత్వం మారిన దగ్గర నుంచి రియల్టర్లు సైతం దూకుడును ప్రదర్శిస్తున్నారు. అమరావతి రియల్ ఎస్టేట్ గడిచిన నలభై రోజుల నుండి హుషారుమీద ఉంది. ఎక్కడా లేని విధంగా భూములకు రేట్లు అమాంతం

మిగతా 3లో..

## ఉలిక్కిపడ్డ వినుకొండ

- నడిరోడ్డుపై వ్యక్తి దారుణ హత్య
- రాజకీయాలకు అంటగట్టే ప్రయత్నం
- ఎవరికి వారు విమర్శ ప్రతి విమర్శలు
- ఎంతటి వారినైనా వదిలేయలేదు లేదన్న ఐజి త్రిపాఠి







**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పట్టపగలు నడిరోడ్డుపై వ్యక్తిని అతి దారుణంగా నరికి చంపిన ఘటనతో వినుకొండ పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పాత కక్షలు నేపథ్యంలో ఒకరికొకరు ఒకే పార్టీలో ఉంటూ ద్వేష విద్వేషాలకు గురై ఒకరిపై ఒకరు కక్షల పెంచుకున్న నేపథ్యంలో దాడులు చేసి నైట్రోడ్డుపై విచక్షణారహితంగా నరికి చంపే స్థితికి చేరాయి. వివరాలను పరిశీలిస్తే పట్టణానికి చెందిన రషీద్ మరొక వ్యక్తి జిలానీలు 2017 ముందు నుండి ఒకరిపై ఒకరు కక్షల పెంచుకున్నారు. ఓకే వర్గానికి చెందిన వారు కాగా గతంలో ఒక లాడ్జిలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సారథ్యంలో బీరు బాటిలతో ఒకరి పై ఒకరు దాడి చేసుకోగా అప్పట్లో 307 తో పాటు పలు సెక్షన్ల కింద ఇరువురిపై కేసు లు నమోదు అయ్యాయి .అప్పటినుండి ఇప్పటివరకు ఏదో ఒక సందర్భంలో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూనే ఉంటున్నట్లు స్థానికుల సమాచారం గత ఎన్నికలకు ముందు రషీద్ అనే వ్యక్తి జిలాని ఇంటికి వెళ్లి దాడులు చేయడం తో పాటు బుల్లెట్ బైకును

మిగతా 3లో..

## ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన

- రాష్ట్ర ప్రగతికి, ప్రజా సంక్షేమానికి నెల రోజుల్లోనే బాటలు వేసిన చంద్రబాబు
- కూటమి ప్రభుత్వానికి వారదులుగా ఉందాం
- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని



**నందిగామ, జూలై 18, మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చేశాం అనే అలసత్వాన్ని నేతలు వీడి అధికారులు పార్టీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వానికి వారదులుగా ఉందామని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేసినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. గురువారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలంలో జుజ్జూరు నుండి వెల్లంకి వరకు రహదారి నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. పి ఎన్ జి వై ఎస్ నిధులు 172 లక్షలతో ప్యాకేజీ నెంబర్ ఏపీ 09III 29

మిగతా 3లో..

## త్వరలో పరిశ్రమలు రాబోతున్నాయి

- లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు
- మచిలీపట్నంలో పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలు
- రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నానికి త్వరలో చాలా పరిశ్రమలు రాబోతున్నాయని, లక్ష మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నగరంలోని రహదారులు భవనాలు అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాలామంది పారిశ్రామికవేత్తలు మచిలీపట్నంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తున్నారన్నారు. అందులో భాగంగానే కోట్లాది రూపాయలతో బిపిసిఎల్ ఆయిల్ రిఫైనరీ ఏర్పాటు

మిగతా 3లో..

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ వారి ఆధ్వర్యంలో అనాథలకు అల్పాహార అందజేత




**పొన్నూరు మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ వారి ఆధ్వర్యంలో ఫీడ్ ద హంగర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సాయి నగర్ లోని శిరిడి సాయి మందిరం వద్ద గురువారం 25 మంది అనాథలకు అల్పాహారం అందించడం జరిగింది.. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నరసింహ చారి మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారిని ఆదుకునేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఉత్తమమని భావించి అనాథలకు ప్రతినిత్యం ఆహారాన్ని అందించేందుకు క్లబ్ ఎల్లవేళలా ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ సభ్యులు లయన్ శర్మ, లయన్ కిషోర్, లయన్ ఓంకార్ నాథ్, హరినాథ్ కే .సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సాయి సత్ చరిత్ర పారాయణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక విద్యానగర్ మూడో లైన్‌లోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ సాయినాథుని సన్నిధానంలో గురు పౌర్ణమి మహోత్సవాల సందర్భంగా గురు వారం సామూహిక సాయి సచ్చరిత్ర పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు ఆష ష్ శర్మ నిర్వహణలో బాబా మూల విరాట్ కు పంచామృత అభిషేకాలు,అర్చనలు అలంకరణ, జరిగాయి. వేద పండితులు చంద్రశేఖర శర్మ నిర్వహణలో 50 మంది భక్తులు సామూహిక సాయి సచ్చరిత్ర పారాయణ నిర్వహించారు.సామూహికశ్రీ సాయిరాం నామ అఖండ సంకీర్తన జరిగింది. పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి బాబా వారి శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.అధిక సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకున్నారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు య డ్లపాటి అశోక్ కుమార్,అధ్యక్షుడు వడ్లమూడి శివరామకృష్ణయ్య కార్యదర్శి య డ్లపా టి స్వరూప రాణి కార్యదర్శి మొవ్వా సంజీవరావు, ఆవుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## గుంటూరులోనే ఏపీ న్యూరోకాన్ రాష్ట్ర సదస్సు



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** గురువారం సూపరింటెండెంట్ కిరణ్ కుమార్ తన ఛాంబర్ లో ఆహ్వాన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 21 వరకు న్యూరో సైంటిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సు కు తెలుగు రాష్ట్రాల వైద్యులతో పాటు జాతీయ స్థాయి వైద్యులు కూడా హాజరు అవుతున్నట్లు ఆయన చెప్పారు. న్యూరాలజీ, న్యూరో సర్జరీ విభాగాల ల గురించి వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అరుణ కుమారి, డాక్టర్ సత్యనారాయణ మూర్తి, డాక్టర్ శ్రీనివాస రావు, డాక్టర్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

# నేనున్నా.. ! ప్రజా నేత..నారా లోకేష్ భరోసా..!!

### సమస్యలు పరిష్కారానికి చొరవ.

### 18వ రోజు ప్రజాదర్బార్ కు పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు



**మంగళగిరి మేజర్ న్యూస్:** కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇస్తున్నారు. సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో తమ సమస్యలు చెప్పుకునేందుకు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు "ప్రజాదర్బార్" కు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో 18వ రోజు "ప్రజాదర్బార్"లో ప్రతి ఒక్కరిని కలిసిన మంత్రి.. వారి నుంచి విన్నపాలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని భరోసా ఇచ్చారు.

**నందిగం సురేష్ టిప్పర్ లారీ నా మనవడిని బలితీసుకుంది..**

మాజీ ఎంపీ నందిగం సురేష్ కు చెందిన టిప్పర్ లారీ ఢీకొని నాలుగేళ్ల తన మనవడు దుర్మరణం పాలయ్యాడని, తగిన న్యాయం చేయాలని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లికి చెందిన తాళ్ల నాగరాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారుపాఠశాల నుంచి తన మనవడిని ద్విచక్రవాహనంపై తీసుకు వస్తుండగా ఉండవల్లి సెంటర్ వద్ద టిప్పర్ లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, ప్రమాదంలో తన కాలు విరిగిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నందిగం సురేష్ పేరు చెప్పి డ్రైవర్ బెదిరించాడని వాపోయారు. విచారణ జరిపి దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న లోకేష్.. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

**తప్పుడు దస్తావేజులతో స్థలాన్ని విక్రయించారు**

తప్పుడు దస్తావేజులతో తమ నివాస స్థలాన్ని విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లికి చెందిన భవనాశి రాజరాజేశ్వరి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. దుగ్గిరాల మండలం శృంగారపురంలో మట్టి రోడ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో మరీ అధ్వానంగా మారాయని, సీసీ రోడ్లు నిర్మించాలని గ్రామ సర్పంచ్ యలవర్తి అంకమయ్య కోరారు. పుట్టకతోటే రెండు కిడ్నీలు పాడైపోయిన తమ కుమారుడికి వైద్యం సాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి పట్టణానికి చెందిన తాళ్లూరి శిరీష విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో కాలు కోల్పోయిన తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని సీతానగరానికి చెందిన ఎన్.సూరిబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన 8 నెలల కుమారుడికి వైద్యం సాయం చేయాలని తాడేపల్లికి చెందిన పఠాన్ అల్లాబీ విజ్ఞప్తి చేశారు. ఏపీఎస్ఆర్టీసీలో డ్రైవర్ గా పనిచేస్తున్న తనకు పిల్లల చదువు భారంగా మారిందని, రేషన్ కార్డు మంజూరు చేయాలని కృష్ణా జిల్లా బాపులపాడుకు చెందిన వి.విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పెదకాకాని మండలం నంబూరులో తమ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని విజయవాడకు చెందిన ఎస్.నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

## గుంటూరు నగరంలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు చేపట్టాలి



**గుంటూరు సిటీ,(మేజర్ న్యూస్ ):** ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయి పర్యటనల్లో సంబంధిత అధికారులు కూడా పాల్గొని, పర్యటనలో గుర్తించిన సమస్యల పరిష్కరనికి వేగంగా చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గుంటూరు తూర్పు ఎంఎల్ఏ మహ్మద్ నసీర్ తో కలిసి, నియోజకవర్గంలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మెరుగైన పారిశుధ్యం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అధికారులు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ, వారు గుర్తించిన అభివృద్ధి పనుల్లో ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ గా విభజన చేసుకొని, నాన్ ఫైనాన్షియల్ లేదా తక్కువ మొత్తంలో ఖర్చు అయ్యే ప్యాచ్ వర్క్స్, త్రాగునీటి సరఫరా సమస్యలు, కల్వర్ట్స్ నిర్మాణం వంటి వాటిని రోజుల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం చేపట్టాల్సిన పనులపై ప్రజా ప్రతినిధులకు వివరించాలన్నారు. ప్రతి రోజు చెత్త సేకరణ సమయం కూడా ఆయా ప్రాంత ప్రజలకు తెలియచేయాలన్నారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ తమ క్షేత్ర స్థాయి పర్యటనల్లో ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి ప్రతిపాదించిన పనులను వెనువెంటనే చేపట్టాలన్నారు. వాటిలో తక్షణం చేయలేని పనులు ఉంటే వాటిని వివరాలతో వివరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లేకుంటే పనులు చేసినా ప్రజల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. తూర్పు నియోజకవర్గంలకో త్రాగునీటి సరఫరా వ్యవస్థ పై సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. ప్రతి కాలనికి త్రాగునీరు అందించడానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని జిఎంసి ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిలో పార్క్ లు అభివృద్ధి చేయడానికి, ఇప్పటికే ఉన్న పార్క్ ల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పారిశుధ్య పనుల్లో మెరుగుదల ఉండాలని, రోడ్ల మీద వ్యర్థాలు ఉంటే అధికారులు ఎంత పని చేసిన ప్రజల దృష్టిలో సదాభిప్రాయం కల్గదన్నారు. ప్రజలు రోడ్ల మీదవ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన కల్గించడంతో పాటు, డంపర్ బిన్ల వద్ద చెత్త నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్ఈ శ్యాం ప్రసాద్, ఏంహెచ్ఓ మధుసూదన్, ఏడీహెచ్ రామారావు, ఈఈలు కోటేశ్వరరావు, కొండారెడ్డి, డిఈఈలు రాము, శ్రీధర్, ఎస్ఎస్ లు రాంబాబు, ఆయుబ్ ఖాన్, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వీక్లీ స్పెషల్ శానిటేషన్ యాక్షన్ ప్లాన్

**గుంటూరు, జూలై 18(మేజర్ న్యూస్):** గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని ప్రజలకు అందించేందుకు వీక్లీ స్పెషల్ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ మేరకు సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని డిఆర్సీ హాల్లో నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి గుంటూరు నగరంలో మెరుగైన పారిశుధ్య పనులు ప్రణాలికాబద్ధంగా జరిగేందుకు జిఎంసి ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సూపర్వైజరి అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ సాదారణంగా ప్రజలు మెరుగైన పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాని అధికంగా కోరుకుంటారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు విధులు నిర్వహించడం కనీస భాధ్యత అని అన్నారు. గుంటూరు నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా పై ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని సాధించేందుకు ప్రతి డివిజన్ లో వీక్లీ వర్క్ ప్లాన్ ఉండాలని, సదరు ప్లాన్ ని ఆయా ప్రాంత ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు కూడా అందించాలన్నారు. గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్ లు ఎక్కడైనా డ్రైన్ లో ఉంటే వెంటనే షిఫ్ట్ చేయాలని, ప్రజల నుండి అందే ఫిర్యాదులు వేగంగా పరిష్కారం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ తమకు ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం కోసం అధికారులను పిలిస్తే వెళ్లాలని తెలిపారు.

కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వీక్లీ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి, ప్లాన్ మేరకు పారిశుధ్య పనులు చేపడతామన్నారు. ఇప్పటికే 16 మంది సీనియర్ అధికారులను పారిశుధ్య పర్యవేక్షణకు విధులు కేటాయించామని, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. పట్టణ ప్రణాళిక,



ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో నిర్మాణం పెండింగ్ లో ఉన్న గార్బేజ్ ట్రాన్సఫర్ స్టేషన్ల (జిటిఎస్) నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలన్నారు. వీధి వ్యాపారులు తప్పనిసరిగా వ్యర్థాలను జిఎంసి నుండి కేటాయించిన వాహనంకే వ్యర్థాలు ఇవ్వాలని, రోడ్ల మీద, కాల్వల దగ్గర వేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. నగరంలో కమర్షియల్ సంస్థల నుండి వ్యర్థాల సేకరణకు వెంటనే టెండర్ పిలవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు.అలాగే నగరంలో డ్రైన్ ను క్రాస్ చేస్తున్న లేదా సమాంతరంగా వెళ్తున్న త్రాగునీటి పైప్ లైన్ లను ఇప్పటికే పలు ప్రాంతాల్లో మార్చామని, ఇంకా ఎక్కడైనా గుర్తిస్తే వాటిని యుద్ధప్రాతిపదికన మార్చుడానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన అనుమతులు తక్షణం ఇస్తామని తెలిపారు. వీధి కుక్కలకు యాంటి బర్త్ కంట్రోల్ (ఏబిసి) ఆపరేషన్లు చేస్తున్నామని, సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. రిజర్వాయర్ పరిధిలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా స్థానికంగా ఏఈలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఈ శ్యాం ప్రసాద్, ఏంహెచ్ఓ మధుసూదన్, ఏడీహెచ్ రామారావు, డిసిపి శ్రీనివాస్, ఏసిపి మురళి, ఈఈలు ఎస్.ఎస్.లు, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ వినుకొండ

(మొదటిపేజీ తరువాయి)

తగలబెట్టి కుటుంబ సభ్యులను అసభ్యకరంగా ప్రవర్తించాడని ,దీంతోపాటు పలికేసుల్లో ముద్దాయిగా ఉండడానికి రషీద్ కారణంగా చెబుతుండటం, అతనికి ఒక మైనార్టీ సెల్ నాయకుడు అండదండలు అందించడంతో ఇతని పై కేసులు పెట్టి వేధించాడనే కక్షపెంచుకున్నట్లు పలువురు అంటున్నారు. ఈ క్రమంలోనే తొలి ఏకాదశి మొహరం పండుగలు ఒకేరోజు రావడం, పోలీసులు, మృతుడు, ముద్దాయిల బంధువులు, పండుగలో నిమగ్నమై ఉండటంతో ఇదే అదునుగా చేసుకున్న జిలాని తన తో తెచ్చుకున్న కత్తితో నడిరోడ్డుపై దారుణంగా నరకడంతో అక్కడికక్కడే కూలిపోయిన రషీద్ మృత్యువాత పడ్డాడు.

**రాజకీయ కోణం ఉందా?**

గతంలో వీరిరువురు ఒకే రాజకీయ పార్టీలో తిరగడం, కలిసిమెలిసి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడికి అత్యంత సన్నిహితులుగా ఉండటం వంటివి గమనిస్తూ ఉంటే, వీరు ఇరువురి కక్షలకు ఆనాడే ఆద్యం పోసిందని చెప్పవచ్చు. ఎన్నికలకు ముందు జిలాని వాళ్ళ అన్నదమ్ములు టిడిపిలో ఉండటంతో వారితోపాటు కొన్ని ర్యాలీలో పాల్గొనడం వంటివి జరగగా, గెలిచిన అనంతరం ర్యాలీలలో చురుగ్గా పాల్గొని మాజీ మున్సిపల్ చైర్మన్ భర్త తో ఫోటోలు దిగటం వాటిని ఆసరాగా చూపించి పలువురిని బెదిరించడం వంటివి చేస్తున్నట్లు స్థానికులు చెప్తున్నారు.

**రాజకీయ విమర్శలు**

చనిపోయిన వ్యక్తి మావోడేనని ,చంపిన వ్యక్తి టిడిపికి చెందిన వ్యక్తిగా వైసిపి నాయకులు జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు లు అంటుండగా ,చంపిన వ్యక్తి కూడా వైసీపీకి చెందిన వ్యక్తిగా టిడిపి నాయకులు చెప్తున్నారు. అయితే వారిరువురు బోల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో వైసీపీలోనే ఉన్నట్లుగా ఫోటోలు వీడియోలు ఉండటంతో, నమ్మక తప్పడం లేదని ప్రజలు అంటున్నారు. అయితే ఇటీవల కాలంలో జిలాని అనే వ్యక్తి టిడిపి నాయకులతో తిరుగుతుండడంతో అతను టిడిపికి చెందిన వ్యక్తిగా పలువురు అంటున్నారు. జిమ్ జిలాని అనే వ్యక్తి ఆదినుండి టిడిపిలోనే ఉండడం, అతనికి పార్టీలో మంచి పట్టు ఉండడం జరిగినప్పటికీ, తమ్ముడు జిలాని మాత్రం వైసీపీలోనే వారి మిత్రబృందం తోటే ఉండేవాడని పలువురు అంటున్నారు.

**రాజకీయ నాయకులు పరామర్శ**

మృదేహాన్ని పైసలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు ప్రముఖ నాయకులు పరామర్శించి టిడిపిపై ధ్వజమెత్తారు. పల్నాడులో ఉంద్రావృతం అయితే సహించేది లేదని కార్యకర్తలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి , గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బొల్లా బ్రహ్మనాయుడు ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు తో పాటు పలువురు ఉదయాన సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.



**పోలీసుల వివరణ...** వినుకొండ లో జరిగిన దారుణ హత్య ఘటనపై ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాటి ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. దీనిలో రాజకీయ కోణం లేదని వారికి సంబంధించిన వ్యక్తిగత కారణాల చేత దాడులు పెద్దాడులు జరిగాయని వారిరువురి పై రౌడీషీట్ తో పాటు ఒకరిపై మూడు మరొకరిపై రెండు కేసులు ఉన్నట్లు వివరించిన వారు నిందితులు ఎంతటి వారినైనా సహించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల కూడా బాధ్యతగా ఉండాలని ఇటువంటి దాడులు జరిగినప్పుడు ప్రతిగడించాల్సిన అవసరం ఉందని సూచించిన వారు సమన్వయం పాటించి దాడులు ప్రదాడులకు పాల్పడకుండా ఉండాల్సిందిగా కోరారు.

**ఎమ్మెల్యే జీవి మృతుడి కుటుంబ సభ్యుల పరామర్శ**

స్థానిక శాసనసభ్యులు జివి ఆంజనేయులు మృతుడు రషీద్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఇటువంటి సంఘటన జరగడం బాధాకరమని కొనరావడం కాకుండా చూడాల్సిందిగా పోలీసులను ఆదేశించినట్లు పైన తెలిపారు. మైనార్టీ సెల్ మంత్రివర్యులు ఫరూక్ అబ్దుల్లా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఘటనను ఖండించడంతోపాటు రాజకీయ లబ్ధి కోసం వైసీపీ నాయకులు టిడిపికి పునందుతున్నారని దుయ్య పెట్టారు.

**నేడు జగన్ రాక ..** మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఇటువంటి సంఘటనలు ఉంద్రావృతం కావడం శ్రేయస్కరం కాదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిని ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత ఉందని అయితే ఎవరికి వారు రాజకీయాలకు పోలిమే ప్రయత్నం చేస్తున్నారని దీంతో భవిష్యత్తులో లా అండ్ ఆర్డర్ దెబ్బతినే పరిస్థితి ఉందని ప్రజలు అంటున్నారు.

# త్వరలో పరిశ్రమలు రాబోతున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

కాబోతున్నదన్నారు. అలాగే విద్యుత్తు, బ్యాటరీల స్టోరేజీ తదితర పరిశ్రమలు నెలకొల్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా భావించి తాము పని చేస్తున్నామని ప్రజలందరూ సహకరించాలన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన భూ హక్కు (ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్) చట్టం వలన నిజమైన హక్కుదారుడు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని గుర్తించే తమ ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. మచిలీపట్నం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో డ్రైనేజీ మురుగునీటి వ్యవస్థ సరిగా లేదని, చెత్తా చెదారం పేరుకుపోయి ఉందని, కొన్ని డివిజన్లో కాలువల నుండి పూడికలను తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని త్వరలో అన్నిచోట్ల చేపట్టి పారిశుద్ధ్యం మెరుగుపరుస్తామన్నారు. త్వరలో అంతర్గత రహదారులు, ఆర్ అండ్ బి రహదారులు అన్నీ కూడా చేపట్టి బాగు చేస్తామన్నారు. అమృత్ పథకం కింద 58 కోట్ల రూపాయల వ్యయంతో మచిలీపట్నంను అభివృద్ధి పరుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎంపీ లాడ్స్ మరికొన్ని నిధులతో పట్టణంలో ప్రణాళిక బద్ధంగా పలు అభివృద్ధి పనులు చేపట్టి మంచి నగరంగా తీర్చి దిద్దుతామన్నారు.

# ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ చిన్ని మాట్లాడుతూ, ప్రజల ఆశలకు అనుగుణంగా చంద్రబాబు పాలన ఉంటుందన్నారు. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసకర పాలనకు భారీ మెజారిటీలతో కూటమి గెలుపు నిదర్శనం అన్నారు. ఒకే మాట ఒకే బాటతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని కోరారు. మంత్రుల్ని పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చే బాధ్యత జోనల్ ఇన్చార్జ్లు తీసుకోవాలని సీఎం తెలిపారని, ప్రజలు, కార్యకర్తల నుంచి వచ్చే వినతుల్ని స్వీకరించి వాటి పరిష్కరించేందుకు మంత్రులంతా బాధ్యత తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.మంత్రులు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ రావటం సేవగా భావించాలని, ప్రతీ రోజూ ఇద్దరు మంత్రులైనా పార్టీ కార్యాలయానికి వచ్చి కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సిఎం ఆదేశించారన్నారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గత ఐదేళ్లలో రోడ్ల అభివృద్ధి చేసిన పాపాన పోలేదని వైసీపీ పాలనలో కనీసం గుంతలు పూడ్చిన పరిస్థితి కూడా లేదన్నారు. రాష్ట్రం మొత్తం అధ్వాన్నంగా తయారైన పరిస్థితి నెలకొంది అన్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని గారు నందిగామ నియోజకవర్గంలో అధికారిక సమీక్ష పూర్తి చేసుకుని వేర్లపాడు మండలం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకర విషయం అన్నారు. వీరులపాడు మండల చరిత్ర లో గతంలో ఎన్నడూ లేని విధంగా 2389 ఓట్ల మెజారిటీ కూటమికి అందించటం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రజలు ఇచ్చిన అరుదైన అవకాశాన్ని బాధ్యతగా భావించి వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేసే బాధ్యత తీసుకుంటామని హర్షధ్వానాల మధ్య వ్యక్తం చేశారు. నాయకులు కార్యకర్తలు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాబు ముందడుగు..

(మొదటిపేజీ తరువాయి)

పెరిగిపోయాయి. 2014లో రాష్ట్రానికి విభజిత రాష్ట్రంలో రాజధాని లేని మన తెలుగు ప్రజలకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృష్ణ పరివాహక ప్రాంతమైన అమరావతిని రాజధానిగా ప్రకటించారు. అందుకు ప్రధాని నరేంద్రమోదీ సైతం శంకుస్థాపన పనుల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం అమరావతిని పూర్తిగా భ్రష్టుపట్టించి కారడవిని చేసేసింది. దీంతో రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయిందే తప్పా అమరావతి అభివృద్ధికి అడుగు ముందుకు పడలేదనేది నగ్న సత్యం... 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన తరువాత అందరి చూపు అమరావతిపై పడింది. దీంతో రాజధానిని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు లక్ష్యానికి రింగురోడ్డు ప్రతిపాదనలు ఒకే కావడంతో అంకురార్పణ జరిగిందనే చెప్పాలి. ఈ రింగు రోడ్డు నిర్మాణం పూర్తయితే శరవేగంగా అమరావతి అభివృద్ధి చెందుతుందనేది నిపుణుల మాట.

## వివిఐటిలో " విరాజి " చిత్రబృందం సందడి




**పెదకాకాని మేజర్ న్యూస్ :** హ్యాపీడేస్ ఫేమ్ వరుణ్ సందేశ్ హీరో గా ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాధ్ కూండ్ల నిర్మిస్తున్న చిత్రం " విరాజి " ఈ చిత్రం ఆగష్టు 2న విడుదల కానున్న నేపధ్యంలో ప్రచారకార్యక్రమంలో భాగంగా చిత్ర బృందం వివిఐటి కళాశాలను సందర్శించింది ఈ కార్యక్రమంలో హీరో వరుణ్ సందేశ్ హీరోయిన్ లు కుషాలిని, అపర్ణాదేవి వివిఐటి ప్రిన్సిపాల్ డా? వై.మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లడుతూ తన కెరియర్లో గుర్తుండిపోయే చిత్రం విరాజి అవుతుందని అన్నారు. ఇటీవల విడుదలైన చిత్ర టీజర్ కు విశేష స్పందన వచ్చిందనీ, ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. అనంతరం చిత్రబృంద సభ్యులు విద్యార్థులతో కలసి నృత్యాలు, సెల్ఫీలతో సందడి చేశారు

## నేడు దయల్ యువర్ కార్యక్రమం

**గుంటూరు సిటీ (మేజర్ న్యూస్ ):** ఏ.పి.ఎస్. ఆర్టీ సీ. గుంటూరు 2 డిపో. ప్రయాణీకులు, గుంటూరు మరియు పరిసర ప్రాంత ప్రయాణీకులు శుక్రవారం ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు డిపో మేనేజర్ కార్యాలయము లో దయల్ యువర్ డియం కార్యక్రమంనిర్వ హించ బడునని 2డిపో మేనేజర్ అబ్దుల్ సలాం గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. గుంటూరు- హైదరాబాద్ , గుంటూరు- తెనాలి, గుంటూరు- విజయవాడ, మరియు గుంటూరు-విశాఖపట్నం రూట్ లలో తిరుగుచున్న బస్ ల గురించి, సిబ్బంది పనితీరు గురించి ప్రయాణీకులు, విద్యార్థులు 9959225421నంబర్ కు ఫోన్ చేసి తమ సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా 2డిపో మేనేజర్ అబ్దుల్ సలాం ఒకప్రకటనలో కోరారు.

## కాకాని శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు

**112 రోజుల హుండీ ఆదాయం రూ. 57,58,351/-లు**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో గురువారము కానుకల హుండీలను దేవదాయశాఖ పి.సైదమ్మబాయి, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానము, అడిగొప్పల గ్రామము, పల్నాడు జిల్లా వారి పర్యవేక్షణలో ఉదయం గం.9.00 నుండి ఆలయ ప్రాంగణములో ఉన్న కానుకల హుండీలను తెరచి ఆలయ కళ్యాణ మండపము నందు లెక్కింపు జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. గురువారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్మైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడచిన 112రోజుల హుండీ ఆదాయము రూ.57,58,351/- లు నగదు, బంగారము 0.11.700 మి.గ్రా గ్రాములు, వెండి 420 గ్రాములు, విదేశీ కరెన్సీ 62 అమెరికన్ డాలర్లు, సింగపూర్ 2 డాలర్లు,బ్రూనో 1, కువైట్ 1/4 హుండీ ద్వారా ఆదాయం వచ్చినదని దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు తెలిపినారు. దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామవరప్రసాదరావు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పెదకాకాని శాఖానిర్వహణా ధికారి బి.సువర్ణరాజు, బ్యాంకు సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు బందోబస్తు పర్యవేక్షించినారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు

**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ విద్యాభివృద్ధికి, వెనుకబడిన కళాశాలల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవ ప్రశంసనీయమన్న అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్ మెంట్ అసోసియేషన్ వ్యక్తపరిచింది. అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఇటీవల ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలు మెరుగైన సౌకర్యాలతో విద్యాప్రమాణాల పెంపుకు కృషిచేసేవిధంగా చూపిన చొరవను అభినందించారు. ఆంధ్రప్రదేశ్లో గత 10 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా మొదటి దశ కౌన్సిలింగ్ను త్వరితగతిన పూర్తి చేసి జులై 19 నుండి తరగతులు ప్రారంభించేలా చొరవ తీసుకున్న ముఖ్య మంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు గౌరవ మానవవనరుల శాఖా మంత్రి నారాలోకేష్ గారికి ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ కాలేజీ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలియజేసింది. మంత్రి నారా లోకేష్ చొరవతో గత సంవత్సరం కంటే అదనంగా ఇరవైవేల మంది విద్యార్థులు మన రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే సౌలభ్యం కలిగిందని తెలిపారు.


**DOCUMENTS MISSING**

I have lost my documents while I am traveling a bus Hyderabad to Vinukonda.The time was 4:45 Am on 14.7.2024.In that bag was important documents like passport number S7097908 and some Aadhar, PAN card and interview documents. If anyone find the documents please contact to this below number contact number

**N.PavanCell no.9182377202**

## జనం చీకొట్టినా సిగ్గులేకుండా జగన్ శవరాజకీయాలు : జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** జనం చీకొట్టినా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సిగ్గు లేకుండా తనకు అలవాటైన అదే శవరాజకీ యాలు పదేపదే చేస్తున్నారని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు గురువారం పత్రిక ప్రకటన ద్వారా మండిపడ్డారు.అసలు జగన్ ఏ ముఖం పెట్టుకుని వినుకొండ వస్తున్నాడని ధ్వజమెత్తారు. అయిదేళ్లలో అతడు పెంచి పోషించిన రౌడీయిజం, గూండాయిజం, వర్గపోరులే నేటి నెత్తుటి మరకలకు కారణం అని,వైకాపా ప్రభుత్వంలోనే తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేదా అని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోలేదు కాబట్టే జిలానీ ఇంత దారుణానికి ఒడిగట్టారని, హత్య చేసిన జిలానీ జైలుకు వెళ్లాడు, హత్యకు గురైన రషీద్ కుటుంబం నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.వినుకొండలో ఈ పాపానికి పూర్తి బాధ్యత వైసీపీదే అని, కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర్నుంచి నాటి రౌడీ మూకల్ని ఏరివేయడమే లక్ష్యంగా పనిచేస్తు న్నామని ఆయన స్పష్టం చేశారు.ఏది ఏమైనా తొలి ఏకాదశి పండగ రోజు వినుకొండలో ఇంత దారుణమైన ఘటన జరగడం చాలా బాధాకరమన్న జీవీ చనిపోయిన వ్యక్తి, చంపిన వ్యక్తి ఇద్దరూ వైసీపీలో తిరిగిన వారేననే విషయం గుర్తుంచు కోవాలన్నారు. వారిద్దరి మధ్య వ్యక్తిగత గొడవలు ఉన్నాయని,జిలానీపై హత్యాయత్నం కేసు నమోదైన ఎఫ్ఐఆర్ కాపీని మీడియా సమావేశంలో ప్రదర్శించారు. పూర్తిగా వ్యక్తిగత కారణాలతో హత్య జరిగితే, దానిని అడ్డుపెట్టుకుని శవ రాజకీయాలెలా చేస్తున్నారని మండిపడ్డారు.వ్యక్తిగత కక్షలను పార్టీలకు ఈవిధంగా అంటగట్టడం దుర్మార్గమన్నారు.ప్రజలు అమాయకులు కాదని గతంలో జగన్ బాబాయ్ వివేకా హత్య కేసులోనే వారి నిజస్వరూపాన్ని అంతా చూశార న్నారు.అలానే ఇప్పుడు వాళ్ల పార్టీ కార్యకర్తను ఆ పార్టీ కార్యకర్త హత్య చేసినా తెదేపాపై బురద జల్లడం,శవ రాజకీయం చేయడం వారికే చెల్లిందన్నారు.ఏదేమైనా హత్య జరగడం బాధాకరమని,దీనిపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని,నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటుందన్నారు.పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు కూడా ఈ కేసులో చాలా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగానే వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడి పైనా విరుచుకుపడ్డారు జీవీ. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండలో గంజాయిని, రౌడీయిజాన్ని ప్రోత్సహించారని, తప్పులు చేసిన వారిని,దాడులకు పాల్పడిన వారిపై కేసులు పెట్టకుండా కాపాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అతడి నిర్వాకాల వల్లనే రౌడీలు తీవ్రనేరాలకు ఒడిగట్టే దుస్సాహం చేస్తున్నారని వాపోయారు.ఇప్పుడు హత్య చేసి జిలానీ జైలుకు వెళ్తే వారి కుటుంబం మొత్తం కష్టాల్లో పడిందన్నారు. హత్యకు గురైన రషీద్ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఈ రెండు నష్టాలకు బాధ్యత వహించాల్సింది బొల్లా బ్రహ్మనాయుడు, ఆయన వెనకున్న ముఖ్య అనుచరులేనని ధ్వజమెత్తారు. ఈ అనుభవాల నేపథ్యంలో రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరిం చారు. రషీద్ హత్య చాలా బాధాకరమని, అతడి కుటుంబానికి సానుభూతి తెలియజే స్తున్నానని చెప్పారు. ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకూడదని కోరుకుం టున్నానని, అలా జరగకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడతామని వెల్లడించారు. భవిష్యత్తులో వినుకొండలో ఎలాంటి గొడవలు జరగకుండా ఏం చర్యలు తీసుకోవాలో అవన్నీ చేస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటమే తెదేపా కూటమి ప్రభుత్వం బాధ్యతని తెలిపారు.



## విద్యుత్తు వినియోగంపై అవగాహన కల్పించాలి

### లోక్ అదాలత్‌లో విశ్రాంత న్యాయమూర్తి విక్టర్ ఇమ్మన్యూల్

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ ఆధారిత విద్యుత్తు వినియోగదారుల విద్యుత్తు వినియోగం పై అవగాహన కల్పిస్తూ ప్రధాన సమస్యల పరిష్కారానికి మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలని ఏపీ.సీ.పీ.డీ.సీ.ఎల్ సీ. జి. ఆర్.ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి ఎన్. ఇమ్మానుయెల్ అన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సీ.హెచ్.రమేష్ అధ్యక్షతన గురువారం ఉదయం నియోజకవర్గ కేంద్రం లోని విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయ ఆవరణ లో విద్యుత్తు వినియోగదారుల లోక్ అదాలత్, అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఇమ్మానుయెల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తమ సమస్యలను తెలిపేందుకు సదస్సు వచ్చిన వినియోగదారులతో నేరుగా మాట్లాడుతూ తక్షణమే వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విద్యుత్తు వినియోగం పై అవగాహన కలిగి ఉండాలని, నాణ్యమైన విద్యుత్తు సరఫరా అందిస్తున్నప్పటికీ రైతులకు అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు సేవలను ప్రతి వినియోగదారు. సద్వినియోగపరచుకోవలన్నారు.



# హత్యా రాజకీయాలకు కేరాఫ్ వైసీపీ ప్రభుత్వం

## విలేకరుల సమావేశంలో మంత్రి ఫరూక్



**వినుకొండ, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం హయాంలో చర్యలు తీసుకొని ఉంటే ఇంత దూరం వచ్చిండేది కాదు హత్య రాజకీయాలను పెంచి పోషించింది వైసీపీ ప్రభుత్వం అని మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్ అబ్దుల్లా అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గురువారం మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఒక ముస్లిం ప్రతినిధిని కావున ఇక్కడికి వచ్చి ప్రెస్ మీట్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. హత్య జరిగిన విధానం తీవ్ర బాధాకరమైన విషయం అన్నారు. గతంలో రషీద్, జిలాని ఇద్దరు కలిసి ఉండేవారని , ఇద్దరూ పట్టణ వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షుడు పిఎస్ ఖాన్ ముఖ్య అనుచరులేనని మంత్రి అన్నారు. అలాగే ఇద్దరు రౌడీ షీటర్ లేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొడవలే ఇప్పుడు హత్యకు కారణం అన్నారు.గతంలో జరిగిన చిన్న గొడవకు రషీద్ మనుషులను వేసుకొని జిలాని ఇంటి మీదకు వెళ్లి ఇంట్లో వస్తువులు పగలగొట్టి,మోటర్ బైకుని తగలబెట్టడం జరిగిందన్నారు. అప్పుడు వైసిపి ప్రభుత్వం రషీద్‌కి సపోర్ట్ చేసి జిలాని పైనే ఎదురు కేసులు పెట్టించడం వలన జిలాని కక్ష పెంచుకున్నాడు.దానివలన జిలాని ఎన్నికలకు ముందు పార్టీ మారి తెలుగుదేశం లోకి రావడం జరిగింది అన్నారు.గత ప్రభుత్వంలో ఇరువురి పై కేసులు పెట్టి న్యాయం జరిగేలా చూసి ఉంటే ఇవాళ ఈ హత్య జరిగి ఉండేది కాదు అన్నారు.ఈ హత్యకు పూర్తి బాధ్యులు గత ప్రభుత్వమే అని అన్నారు. హత్య చేసిన జిలాని కూడా మంచివాడు కాదు కావున తగిన చర్యలు ఉంటాయన్నారు. ఇద్దరు వ్యక్తులు యొక్క పర్సనల్ గొడవను రాజకీయం చేసి రాజకీయ పార్టీలకు చాలా తప్పు అన్నారు.మా పార్టీకి హత్యకు ఎటువంటి సంబంధం లేదు అన్నారు. ఇకనైనా వైసీపీ నాయకులు అభండాలు వేయడం మానుకోవాలన్నారు. పరామర్శ పేరుతో జగన్ వస్తున్నాడు అని తెలిసింది. ఎవరిని పరామర్శించడానికి జగన్ వస్తున్నారని ఆయన అన్నారు. ఆయనని ఆయనే పరామర్శించు కోవాలన్నారు. ఇది ఆయన పెంచి పోషించిన విషయమేనని, పులివెందల హత్యా రాజకీయాలను రాష్ట్రమంతటా వ్యాపింప చేశారని మంత్రి అన్నారు. ఆదిలోనే చర్యలు తీసుకుని ఉంటే ఈ హత్య జరిగేది కాదని ఆయన దుయ్యబట్టారు.ఏది ఏమైనాప్పటికీ జరిగినది తీవ్రమైన పరిణామం అని నేరస్తుడికి తప్పకుండా శిక్ష పడు తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జానీ,ఎన్ రామ కోటేశ్వరరావు,పీవి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆడపిల్లలపై ఆగని అత్యాచారాలు హత్యలు

**క్రోసూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పటికీ దళిత గిరిజన ఆడపిల్లలపై అత్యాచారాలు హత్యలు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి దాసు మరియు డివిఎంసి సభ్యులు బంక శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎస్సీ కాలనీలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ముచ్చుమరిలో గిరిజన బాలికను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు సహకరించటమే కాక ఆ బాలిక శవాన్ని మాయం చేసిన నిందితులను గుంటూరు జిల్లా కొత్త రెడ్డిపాలెం కు చెందిన దళిత బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసి హత్య చేసిన నాగరాజును. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలానికి చెందిన బాలిక ఆత్మహత్యకు కారణమైన నిందితుడను అలాగే గుంటూరు జిల్లా ప్రత్తిపాడు



మండలం చిన్న కొండ్రు పాడు గ్రామంలో దళిత బాలికను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పంట పొలంలోకి తీసుకెళ్లి అత్యాసం చేసిన నిందితుడను అలాగే తిరుపతిలో 8 ఏళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని అంతేకాకుండా నంద్యాల జిల్లాకు చెందిన గుండమ్మను ట్రాక్టర్ తో తొక్కించి చంపిన నిందితులను అలాగే కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెన్నపెరూరు గ్రామానికి చెందిన దళిత కదిరి ప్రభాకర్ పై వేడివేడి నూనెతో దాడి చేసిన నిందితుడును ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కట్టి యావజ్జీవ కారా గారా శిక్ష విధించాలని అంతేకాకుండా పక్క రాష్ట్రంలో దిశ అనే అమ్మాయిని రేప్ చేసి చంపితే మన రాష్ట్రంలో ఆ పేరుతో దిశ చట్టం చేసినారు పాలకులు జులై 1 నుండి కొత్త చట్టాలు అమల్లోకి తీసుకు వచ్చినప్పటికీ కూడా రాష్ట్రంలో దళిత బాలికలు గిరిజన బాలికలపై అత్యాచారాలు హత్యలు దాడులు ఆగటం లేదు ఈ కేసులపై తక్షణమే హోం శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి మరియు ముఖ్యమంత్రి స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని లేని పక్షములో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

# ముప్పాళ్ళ పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్





**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ముప్పాళ్ళ, గోళ్ళపాడులలో కలెక్టర్ పి. అరుణ్ బాబు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అక్కడ అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ -ఔషధ్ ఆన్లైన్లో అప్లోడ్ కార్యక్రమాన్ని సాయంత్రానికల్లా పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ను ఆదేశించారు. రిజిస్టర్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు రిజిస్టర్లను పూర్తి చేయాలన్నారు. వైద్య సేవలు పొందుతున్న పలువురు పేషంట్లను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పర్యటించి మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి భోజన వసతి గురించి పాఠశాలలో అందిస్తున్న విద్య బోధన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల రెవెన్యూ అధికారి కార్యాలయానికి వెళ్లి పరిశీలించి అక్కడ అందిస్తున్న సేవలను, సర్వీస్ సర్టిఫికెట్ల ప్రక్రియను పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వీస్ సర్టిఫికెట్లను ఎప్పటికప్పుడు అందజేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సింగారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైర విహారం..



- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- వాహనాల వెంటపడి పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు
- గాయాలపాలవుతున్న చిన్నారులు, వాహనదారులు

**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా గ్రామాలు పట్టణాలు నగరాల్లో కుక్కలు ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నగర, పట్టణ, గ్రామం అనే తేడా లేకుండా గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగు పెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. పెదకూరపాడులో జరుగుతున్న వీధి కుక్కల వ్యవహారంని సంబంధిత అధికారులు పట్టించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. చిన్నపిల్లలకు బయటికి వెళ్తే ఏం జరుగుద్ది అని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ వీధి కుక్కల భారి నుండి మాకు రక్షణ కవాలని పంచాయతీ వారిని కోరుతున్నారు. ప్రతిరోజు జిల్లాలో ఎక్కడో ఒక చోట వీధి కుక్కల బారిన పడి గాయాల పాలవుతున్న సంఘటన తెలిసిందే. కావున సంబంధిత అధికారులు వీధి కుక్కలపై దృష్టి పెట్టి వాటి నుండి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులపై శ్రీ సిమెంట్ వారి ఆగడాలు ఆపాలి



**కారంపూడి, మేజర్ న్యూస్ :** శ్రీ సిమెంట్ యాజమాన్యం ఇనుపరాజుపల్లి గ్రామంలోని రామాలయ భూముల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి దేవాలయాన్ని శిథిలావస్థకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోందని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ అన్నారు. గురువారం గ్రామస్థులతో కలిసి శ్రీ సిమెంట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గోళ్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన రైతుల భూములు 500 ఎకరాలు ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు ఇవ్వడం జరిగింది అని అన్నారు. గ్రామంలో రామాలయం కు సంబంధించిన దేవుని భూములు 7ఎకరాల 60 సెంట్లు ఫ్యాక్టరీ పక్కనే ఉంది. గతంలో ఆ బూములకు కౌలు బహిరంగ వేలం నిర్వహించి తద్వారా వచ్చే డబ్బులు కు తోడు రైతులు ఎకరాకు కొంత చందాలు వేసుకుని ఆలయ పూజారి జీతం, ధూపదీప నైవేద్యాలు, మరియు ఉత్సవాలు నిర్వహించేవారు. ఫ్యాక్టరీ నిర్మాణం వలన వచ్చే దుమ్ము కు భయపడి ఎవరు కౌలుకు తీసుకోకపోవడం మరియు రైతులు పొలాలు అమ్మడంతో ఆలయ నిర్వహణ కష్టంగా మారింది. ఈ సమస్యను ఫ్యాక్టరీ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లగా రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వున్నారు. దీనితో గత 3 నెలలుగా గుడిలో ధూపదీప నైవేద్యాలు కు ఇబ్బంది కలగడం తో గ్రామస్తులు ఫ్యాక్టరీ ముందు బైఠాయించారు. స్పందించిన యాజమాన్యం 10 రోజుల్లో సమస్యను పరిస్కరిస్తాము అని హామీ ఇవ్వడం తో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రపుశాల శ్రీనివాసరావు, నున్నా జనార్ధన్, రాజనాల కోటగిరి, జీనుగు నాగరాజు, చల్లా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీలో వేలకోట్ల భూముల ఆక్రమణ

- లక్షా 75 వేల ఎకరాలు, రూ.35,576 కోట్లు విలువ ఉన్న భూమి హాంఫట్
- పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో భూదందాలు, సహజవనరుల దోపిడీ తప్పా ఏమి లేదని నియోజకవర్గం శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో ప్రభుత్వ, ప్రజాధనాలను జగన్ మోహన్ రెడ్డి తాత జాగీరులా అక్రమాలకు పాల్పడ్డారని విమర్శ చేశారు. జగన్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియాలన్నారు. ప్రజలకు జగన్ ఆయన మంత్రివర్గం చేసిన అవినీతిని తెలుపాలనే మా అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు శ్వేతపత్రం విడుదల చేసారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అవినీతి అక్రమాలకు బయటకు తీస్తామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో భూదందాలు, సహజవనరుల దోపిడీ తప్ప ఏమీ జరగలేదన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలు, దోపిడీలపై ప్రజలకు వాస్తవాలు తెలియజేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్వేతపత్రాలను విడుదల చేసిందన్నారు. వైసీపీ పాలకులు ఏ విధంగా అక్రమాలు, దందాలు చేశారో, ఏంత దోచుకున్నారో ఆధారాలతో సహా శ్వేతపత్రాల ద్వారా బయటపెడుతున్నామన్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో దాదాపు 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని వాటి విలువ రూ.35,576 కోట్లు పైనేనని, ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్ల దోచుకున్నారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసీపీ నేతలు భూదోపిడీకి పాల్పడ్డారున్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన భయంకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో: 512ను రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రైవేటు వ్యక్తిని ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ గా నియమించి పేద ప్రజల భూములను కొట్టేయాలని పన్నాగం పన్నారన్నారు. ఇంతటి ప్రమాదకరమైన చట్టాన్ని దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాలు సైతం అమలు చేయలేదు కానీ నల్ల చట్టంలోని లొసుగులను గ్రహించిన జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో 512ను జారీ చేసి అక్రమాలను సక్రమంగా మార్చే ఆయుధంగా నల్లచట్టాన్ని వాడుకున్నారన్నారు. సొంతవారి కోసం రికార్డులు సృష్టించే ఎత్తుగడను జగన్ రెడ్డి పన్నారన్నారు. తక్కువ ధరకు రైతుల నుంచి భూములను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు ప్రభుత్వానికి ఇళ్ల స్థలాల కోసం అమ్మిన వైసీపీ నేతల భాగోతాల గురించి సాక్షాధారాలతో సహా శ్వేతపత్రంలో పొందుపరచడం జరిగిందన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో భూములు, వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములను, తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను, పుంగనూరులో 982 ఎకరా లను కొట్టేశారు. దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు కట్టారు. చిత్తూరులో 782 ఎకరాలు, ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్లల ఆస్తి కాజేసేందుకు యత్నించార న్నారు. వీటిపై విచారణ చేపట్టామ న్నారు. 13,800 ఎకరాల ఆవ భూములను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారన్నారు. తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారని అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకుని వాటిలో భవనాలు కట్టుకున్నార న్నారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టి ప్రజా ధనాన్ని వృధా చేశారన్నారు. భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో పాస్ బుక్‌లపై జగన్ చిత్రం ముద్రించుకున్నా రన్నారు. వైసీపీ జిల్లా కార్యాలయాల కోసం రెండేసి ఎకరాలను నామమాత్రపు రుసుముతో 33 ఏళ్ల లీజుకు ఇచ్చుకున్నారని మొత్తం రూ.3 వందల కోట్ల విలువైన భూమిని కేటాయించుకున్నారన్నారు. వైసీపీ నేతలు ఇసుకాసురల అవతారాలెత్తి ఇసుకను మింగేశారని, వందలాది టిప్పర్ల ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసి నూతన ఇసుక విధానం పేరుతో భవన నిర్మాణ రంగాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం కుప్ప కూల్చిందని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను సైతం వైసీపీ నాయకులు వదిలి పెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారని, జేపి వెంచర్స్ చెల్లించాల్సిన మొత్తం నుంచి రూ.800 కోట్లు మినహాయించారని, మింగేసిన ఇసుకతో దాదాపు పది లక్షలకు పైగా ఇళ్లు కట్టకోవచ్చున్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం, శిక్షార్హం

### సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ వెంకట నాగ శ్రీనివాసరావు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి సూచనల మేరకు, సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో న్యాయ మూర్తులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తౌసిద్ హుస్సేన్, రెండవ అదనపు సివిల్ జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి నరసింహారావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ షేక్ బాలి సైదా, పిడుగురాళ్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాంబాబు,ఎసై సంధ్యారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంబాల అనిల్ కుమార్, వేద జూనియర్ కళాశాల, సరస్వతి శిశు మందిర్ విద్యార్థులతో జులై 18 న గురువారం సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న న్యాయ స్థానాల ప్రాంగణం నుండి 400మంది విద్యార్థులతో గడియార స్తంభం వరకు,మరల ఆర్టిసి బస్టాండ్ వద్ద ఉన్న కోర్టు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ లేని ప్రయాణం నేరం,లైసెన్స్ లేకుండా వాహనాలను నడుపుట నేరం, అతివేగం ప్రమాదకరం,తల మీదే రక్షణ మీదే అనే నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, శరీరానికి ఎక్కడైనా దెబ్బలు తగిలిన తగ్గిపోతుందని, తలకు తీవ్ర గాయం కావడం వల్లే ఎక్కువ మంది యువత చనిపోతున్నారని, హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి పిలుపునిచ్చారు. పిడుగురాళ్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, 20 నుండి 35 ఏళ్లలోపు వాళ్లు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణం చేసేవారు సీటు బెల్ట్ ధరించాలని, ప్రమాదాల నివారణకు నిదానమే ప్రధానమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పోలీసులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్లపై వేధింపులను వెంటనే ఆపాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ తదితర స్కీం వర్కర్లపై రాజకీయ వేధింపులను వెంటనే ఆపాలని అంగన్వాడి వర్కర్స్ ను హెల్పర్స్ యూనియన్ సిఐటియు పల్నాడు జిల్లా కార్యదర్శి జి మల్లేశ్వర అన్నారు. ఈరోజు క్రోసూరు లోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు క్రోసూరు ప్రాజెక్టు కమిటీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజానీకానికి వివిధ సేవలు అందిస్తున్నటువంటి అంగన్వాడి,ఆశా, మధ్యాహ్న భోజనం, విఒఎ తదితర స్కీము వర్కర్లపై వేధింపులను వెంటనే ఆపాలని అన్నారు. ఎనికలు జరిగి ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో స్కీం వర్కర్లపై వేధింపులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వారి సమస్యలను పరిష్కారం చేస్తానని హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వేధింపులకు గురి చేయటం రాజకీయ పార్టీలకు పరిపాటిగా మారిందని విమర్శించారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిడిలను ఆపకపోయేటట్లయితే తీవ్రమైన ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరిక చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జి.రవిబాబు మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్నప్పటికీ అంగన్వాడి లపై రాజకీయ వేధింపులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో సుమారు 30 మంది అంగన్వాడీ వర్కర్లను మీ ఉద్యోగాలను తీసివేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అదేవిధంగా వివోఏలు ఆశా వర్కర్లు మధ్యాహ్న భోజనం కార్మికులు ఇతర స్కీం కార్మికులపై జరుగుతున్న వేధింపులు, తొలగింపులను తీవ్రంగా ఖండిస్తున్నామని వీటిని అపకపోతే వీరి అందర్నీ ఐక్యం చేసి తీవ్రమైన ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## రత్న కుమార్ మృతికి తెదేపా నాయకుల సంతాపం



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాశిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు నీలం రత్న రతన్ కుమార్ అనారోగ్యముతో గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ నియోజవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు నర్సాపేట పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి పాడిపండ్ల బాలయ్య సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు దళిత బహుజన ప్రింట్ నాయకులు నీలం లూర్దు మల్లెల సంజీవరావు మోహన్ రావు మాజీ సర్పంచ్ కోటేశ్వరరావు మల్లెల మధుబాబు తదితరులు రతన్ కుమార్ భౌతికయానికి నివాళులర్పించారు.

## గ్రామాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామంలో గురువారం ఎంపీడీఓ టి.వీరభద్రాచారి, ఈఓ పిఆర్ డి రవికుమార్ ఆదేశాల మేరకు గ్రామ పెద్దలు దూపాటి సురేష్ సహకారంతో డయేరియా, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ఫాగింగ్ చేయించినట్లు పంచాయతీ కార్యదర్శి నంబుల రాంబాబు తెలిపారు.

## డయేరియాపై అవగాహన కలిగి ఉండాలి

### డాక్టర్ ప్రసాద్ రావు



**మాచవరం మేజర్ న్యూస్ :** డయేరియా పై ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ,ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. మండలంలోని పిల్లుట్ల, మల్లవోలు గ్రామాల్లో ప్రస్తుతం వర్షాలు పడటంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామాలను సందర్శించి ప్రజలకు సూచనలు సలహాలను అందజేశారు. గ్రామాల్లో ఎవరికైనా డయేరియా లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా వైద్యశాలకు వచ్చి వైద్య సేవలు పొందాలని ఆయన అన్నారు. పిల్లుట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యమా మహాభాగ్యం అని ఆయన అన్నారు. గ్రామంలో మురికి నీరు మురికాలువ ద్వారా బయటికి వెళ్లే విధంగా చూడడం జరుగుతుందని ఆయన అన్నారు. బ్లీచింగ్ చల్లుట, పారిశుద్ధ కార్యక్రమాలు, వర్షాకాలం దృష్ట్యా ఎక్కువగా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘురాం, డాక్టర్ సిహెచ్ అనూష, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారనే లక్ష్యంగా పనిచేయాలి



**క్రోసూరు, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నివారనే లక్ష్యం గా పనిచేయాలని ఆరోగ్య సూపర్ వైజర్ శిఖ శాంసన్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు.చర్మం పై స్పర్శ లేని మచ్చలు, ముక్కు నుండి రక్తం కారడం, చేతుల్లోని వస్తువులు జారిపోవడం, కను రెప్పల వెంట్రుకలు రాలిపోవడం తదితర లోపాలను గమనించాలన్నారు.కుష్టు వ్యాధిని ఎలా గుర్తించాలి అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# వర్షాకాలంలో రోగనిరోధక శక్తిని దృఢంగా ఉంచుకోవాలి

### ప్రభుత్వ వైద్యాధికారి ఆర్. శ్రీనివాస్



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** కాలం మారుతున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు, కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు–చేర్పులు చేసుకోవడం అవసరం డాక్టర్. ఆర్. శ్రీనివాస్ అంటున్నారు. ఈక్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి.. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాల గురించి తెలుసుకుందాం రండి. రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు! వర్షాకాలంలో ఆకుకూరలు పండించడానికి నేల అనువుగా ఉండదు. అందుకే వాటికి బదులుగా తీగ జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి, కాకర, బీరకాయలతో పాటు క్యారట్, చిలగడదుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవన్నీ జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు –చిరుధాన్యాలు!**

వర్షాకాలంలో రాగులు ఎక్కువగా పండుతాయి. కాబట్టి రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు.. వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు. ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు. మొక్కజొన్న కూడా లోకల్‌గా దొరికేవే తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.

**పప్పుల్లో పోషకాలెన్నో!**

కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో– ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తాయి. ఇక వీటిలోనూ మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారు చేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి తయారు చేసే సబ్జీ, అప్పడాలు.. ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు చాలా ఉత్తమం.వాడిన నూనె తిరిగి వాడద్దుఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిగా బజ్జీలు తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో పల్లీ, ఆవ, కొబ్బరి నూనెలు వాడచ్చు. అలాగే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాల తయారీకి వాడకూడదు అనిఅన్నారు.

## సత్తెనపల్లిలో ఎస్.వి.రంగారావుకి ఘన నివాళి



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ఎస్వీ రంగారావు 49వ వర్ధంతి సందర్భంగా సత్తనపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ కళాక్షేత్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తనయులు గుంటూరు కార్పొరేషన్ మాజీ మేయర్ కన్నా నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎస్వీ రంగారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వ నట చక్రవర్తి ఎస్వీ రంగారావు కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు బుడగాల సుబ్బారావు ఆధ్వర్యంలో వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి శ్రీధర్, మహిళా టీడిపి నాయకురాలు తోట అంబిక, ఏ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాదులు కె.వి భాస్కర్ రెడ్డి. పి వెంకట కోటయ్య. కూరపాటి విజయ శంకర్, పెద్దింటి వెంకటేశ్వర్లు, దోబగుంట్ల జానకి రామారావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధులు దివ్వెల శ్రీనివాసరావు, డాక్టర్ వీ.కే . రావ పెంద్యాల మల్లయ్య, సుధాకర్, అప్పాపురపు నరేంద్ర, పి విజయ, అంచుల నరసింహారావు. తోట ఏడుకొండలు. కళాకారులు వి చెన్నకేశవరావు. ఆదం తదితరులు పాల్గొన్నారు.

## విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : లాయర్ బాలి సైదా

### పెదకూరపాడులో మోటార్ వెహికల్ పై న్యాయ విజ్ఞాన సదస్సు




**పెదకూరపాడు, మేజర్ న్యూస్:** పెదకూరపాడు మండలంలో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం యొక్క ఆదేశాల మేరకు సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ మరియు సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు (సీనియర్ డివిజన్) సత్తెనపల్లి వారి సూచనల మేరకు మోటారు వాహనాల చట్టం గురించి న్యాయ విజ్ఞాన సదస్సు పెదకూరపాడు జెండా చెట్టు సెంటర్ వద్ద జరిగింది.ఈ సందర్భంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ షేక్ బాలిసైదా మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి, ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.ప్యానల్ అడ్వకేట్ గంటా వెంకట శివ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్ షేక్ సుభాని మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం ప్రమాదకరమని,హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 23న సాఫ్ట్ బాల్ క్రీడాకారులు ఎంపిక




**క్రోసూరు, మేజర్ న్యూస్ :** క్రోసూరులోని సెయింట్ అన్స్ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 23 వ తేదిన సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని జిల్లా సాఫ్ట్ బాల్ అధ్యక్షులు జి. కిషోర్ రెడ్డి చెప్పారు. ఆగస్టు నెలలో 10, 11, 12 వ తేదీలలో వినుకొండ లోని గుడ్ షెఫర్డ్ పాఠశాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నామని చెప్పారు.ఎంపిక అవ్వాలనుకునే క్రీడాకారులు తమ ఆధార్ కార్డు జిరాక్స్, సాఫ్ట్ బాల్రిజిస్ట్రేషన్ పత్రం తో తప్పనిసరిగా తీసుకొని హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలుకు ఎం. వెంకట్రావు 9908433422, విజయ్ కుమార్ 9490187858 ను సంప్రదించాలని కోరారు. ఔత్సహిక క్రీడాకారులు ఆగస్టు 1 నుండి సెయింట్ అన్స్ పాఠశాలలో నిర్వహించనున్న శిక్షణ శిబిరానికి హాజరవ్వాలని ఆయన సూచించారు.

## ఉగ్గు శివకి నివాళులు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని తిమ్మాయపాలెం రోడ్డులో ఉంటున్న తాపీ మేస్త్రి ఉగ్గుశివ అనారోగ్య కారణంగా గురువారం స్వర్గస్తులైనారు కావున పట్టణ కార్మిక సంఘం నాయకులు సంద్ర పాటి సైదా తోటి కార్మిక నాయకులు శివ మృతదేహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని మక్కెన నగరు నందు సాయంత్రం అంత్యక్రియ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు, పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ పెద్దలు సంద్రపాటి సైదా, గుర్రం ఎలమంద,బొట్టు శ్రీను,కారుమంచి మీరావలి, మోతాదు మస్తాన్, కంద లక్ష్మీనారాయణ, కారుమంచి బుజ్జా, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల్లో ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వైసిపి నేతలు

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి**



**మాచర్ల, మేజర్ న్యూస్ :** ఇళ్ల పట్టాల పేరుతో వైసిపి నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని వీరి దగ్గర నుంచి ప్రతి రూపాయి వసూళ్లు చేసి ప్రజా ఖజానాకు జమ కడతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తక్కువ ధరకు రైతులు వద్ద నుండి భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు భూములు అమ్మిన విషయాన్ని శ్వేత పత్రం ద్వారా ఆధారాలతో సహా వెల్లడించడం జరిగిందని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని వాటి విలువ సుమారు రూ.35,576 కోట్ల పై మాటేనని అన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10,000 ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన అత్యంత ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసిపి నేతలు పాల్పడ్డారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆఫీసర్ గా ప్రైవేటు వ్యక్తిని నియమించి పేద వర్గాల భూములను దోచుకునేందుకు వైసిపి పన్నాగం పన్నిందని విమర్శించారు. గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని మన రాష్ట్రంలో కూడా తెస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో తో పాటు వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములు తిరుపతి రేణిగుంట లోని మఠం భూములను దస్పల్ల భూములను పుంగనూరులో 982 ఎకరాలను దోచుకున్నారని ఆరోపించారు. ఋషికొండలో రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత వైసిపి కే దక్కుతుందన్నారు. భూ హక్కు పత్రం పేరుతో రూ.13 కోట్లు తన ప్రచారం కోసం ఖర్చు చేశారని విమర్శించారు. వైసిపి జిల్లా కార్యాలయాల కోసం నామమాత్రం రుసుముతో 33 ఏళ్ల లీజు పేరుతో రూ.300 కోట్ల విలువైన భూములు కేటాయించుకున్నారని అన్నారు. కొండలను సైతం వైసీపీ ప్రభుత్వం అనకొండ లాగా మింగేసి గుండు చేశారని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు భూగర్భ వనరులను తోడేశారని ఇసుకాసురుల అవతారమెత్తి ఇసుకను మింగేశారని ఆరోపించారు. ఉచిత ఇసుక విధానాన్ని జగన్ ప్రభుత్వం రద్దుచేసి భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధిని శాతం వైసిపి నేతలు వదిలిపెట్టలేదన్నారు.గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను మింగేశారని మింగేసిన ఇసుకతో రాష్ట్రంలో సుమారు 10 లక్షలకు పైగా ఇల్లు నిర్మించుకోవచ్చు అన్నారు.

## తిరునాళ్ల రెండో రోజు కార్యక్రమం



**వినుకొండ, మేజర్ న్యూస్:** తొలి ఏకాదశి పండుగ తిరునాల మహోత్సవ రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా లోక కళ్యాణార్థం శాంతి శుద్ధి సుదర్శన నవగ్రహ హోమ కార్యక్రమాన్ని వేద పండితులతో ఆలయ సేవకులు జాజుల మాల్యాద్రి గురువారం జరిపించారు.నియోజకవర్గంలోని ప్రజలుసుఖ శాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని రైతులందరికి కూడా సాగర శ్రీశైలం డ్యామ్ నిండి కాలవలకు నీళ్లు రావాలనే సంకల్పం ఈ పూజా కార్యక్రమం చేయడం జరిగింది. భక్తులందరూ సామూహికంగా హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నటువంటి భక్తులు ఆలయ సేవకులు జాజుల మాల్యాద్రి,బద్దిక నరసింహారావు,ఆలయ అర్చకులు రాము, వెంకటేశ్వర్లు, మహిళా భక్త బృందం,ఆశ్రమ నిర్మాణ దాతలు పాల్గొన్నారు.

## సభ్యత్వాల నమోదులో చిలకలూరిపేటను అగ్రగామిగా నిలుపుదాం : తోట రాజా రమేష్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పది రోజులు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేసి సభ్యత్వాల నమోదులో ఉమ్మడి గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట ను అగ్రగామిగా నిలపాలని జనసేన జనసేన పార్టీ సమన్వయకర్త తోటరాజ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం చిలకలూరిపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందన్నారు. అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో యువత జనసేన పార్టీలో చేరే అవకాశం ఉందని నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధినేత సిద్ధాంతాలను పార్టీ విధానాలను క్షేత్రస్థాయిలో వివరించి పెద్ద సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేయాలన్నారు. 18 నుండి 28వ తేదీ వరకు పది రోజులపాటు చిలకలూరిపేట పట్టణంలో, మండలాల్లో, గ్రామాలలో సభ్యత్వం నమోదు డ్రైవ్ నిర్వహించి జనసేన పార్టీ సభ్యత్వాల రెన్యువల్, నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రూ.500/- తో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఏడాది పాటు ప్రమాద జీవిత బీమా రూ. 5లక్షలు, ప్రమాద బీమా రూ. 50వేల వరకు ఉంటుందని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సాధుసంతతుల ఆత్మీయ సమావేశం



**వినుకొండ మేజర్ న్యూస్:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిమాలయ గురువు ఆశీస్సులతో ఆశ్రమం లో గురువారం సాధుసంతతుల సమావేశం నిర్వహించారు.ఆశ్రమంలో నిర్వహించిన సాదు సంతుల ఆత్మీయ సమావేశంలో గురుజి మాట్లాడుతూ అఖండ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం సర్వలోకకళ్యాణార్థమై జరిపించామని రైతులు వ్యాపారులు కార్మికులు ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భూగర్భ జలాలు పెరిగి ప్రకృతి పచ్చదనంతో పరవశించాలని ఆయన అన్నారు.తొలి ఏకాదశికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 108 మంది సాదు సంతతులు పాల్గొన్నారు.వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.అనంతరం కార్యక్రమానికి ఆశీర్వాదించుటకు వచ్చిన సాధుసంతులను దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనిగండ్ల కోటేశ్వరరావు,పెంద్యాల పుల్లారావు,పెంద్యాల కాశి, పెంద్యాల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## హత్యని తీవ్రంగా ఖండిస్తున్నా : జగ్గారావు



**ఈపూరు, మేజర్ న్యూస్ :** మోహరం పండగ రోజు వినుకొండ పట్టణంలో జరిగిన రషీద్ హత్యకు తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని జిల్లా అధికార ప్రతినిధి రావర్ల జగ్గారావు పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. అది ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవ అని, పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగింది అన్నారు. దానికి వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా వినుకొండకు వచ్చి పరామర్శ పేరుతో టిడిపి పార్టీకి నెపం ఆపాదించ చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారని, దీనికి ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు అని, వైసిపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇది చాలా సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో లా అండ్ ఆర్డర్ గతితప్పడం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు.గతంలో రషీద్ జిలాని ఇద్దరు పీఎస్ ఖాన్ అనుచరులేనని, ఇద్దరు వైసిపి లీడర్ లేనని అన్నారు. గొడవకి కారణం గతంలో ఉన్న పాత కక్షలే అని,అది తెలుసుకొని బొల్లా బ్రహ్మనాయుడు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఉంటే బాగుండేది అన్నారు. ఏది ఏమైనప్పటికీ జరిగినది తీవ్రమైన పరిణామం కనుక నేను మా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని జగ్గారావు అన్నారు.

## గోవా మద్యం బాటిళ్లు పట్టివేత

**ఈపూరు, మేజర్ న్యూస్ :** ఈపూరు సెబ్ స్టేషన్ పరిధిలో సెబ్ పోలీసులు గోవా మద్యం పట్టుకున్నారు. సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్రిపాలెం వద్ద గోవా మద్యం బాటిళ్లని తీసుకు వెళుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 400 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అబ్దుల్ ఖలీల్ తెలిపారు.స్థానిక సెబ్ కార్యాలయంలో సిఐ మాట్లాడుతూ మద్రిపాలెం వద్దకు గోవా మద్యం బాటిల్లను తీసుకువచ్చి పంపకాలు జరుగుతున్నాయని సమాచారం తెలియడంతో ఎస్సై రేవతి సిబ్బందితో వెళ్లి దాడులు చేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు లక్ష అరవై వేలు ఉంటుందని ఆయన అన్నారు.

## మాదిగ ఉద్యోగుల సమైక్య సమావేశం



**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఇమ్మానుయేలు బాప్టిస్ట్ చర్చి ఆవరణలో మాది గ ఉద్యోగుల సమాఖ్య నియోజకవర్గం సమావేశం నేలపట్ల శ్యాం ప్రసాద్ మాదిగ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య పల్నాడు జిల్లా అధ్యక్షులు వంగూరి అశోక్ కుమార్ మాదిగ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాల ఐన సందర్భంగా ఎమ్మార్పీఎస్ సాధించిన విజయాలు గురించి వినుకొండ నియోజకవర్గంలో మాదిగల సమగ్ర అభివృద్ధికి మాదిగ ఉద్యోగుల సమాఖ్య చేయవలసిన కార్యక్రమాలు,ఎస్సీ వర్గీకరణ మొదలైన అంశాలపై మాట్లాడిన అనంతరం వినుకొండ నియోజకవర్గం మాదిగ ఉద్యోగుల సమాఖ్య నియోజకవర్గం కమిటీ వేయడం జరిగింది.ఎం ఈ ఎఫ్ వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా నేలపట్ల శ్యామ్ ప్రసాద్ మాదిగ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలుగా చందోలు నాగవాణి మాదిగని,గౌరవ అధ్యక్షులుగా సురభి నాగరాజు మాదిగని,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎర్రగుండ్ల భాస్కరరావు మాదిగని, ఉపాధ్యక్షులుగా మాచర్ల బుజ్జి మాదిగని,ప్రధాన కార్యదర్శిగా లక్కెపోగు ఎలీషా మాదిగని, ఆర్థిక కార్యదర్శిగా పరశపోగు వరప్రసాద్ మాదిగని, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాలెపు నాగరాజు మాదిగని, కాకాని అప్పారావు మాదిగ గారిని,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా పల్ల మీసాల సుబ్బారావు మాదిగని, కోట్ల యోగేశ్వరరావు మాదిగ ని,మంద మరియదాస్ మాదిగని, నేలపట్ల శ్యామ్ సంజీవరావు మాదిగని, గుంజలి నాసర్ బాబు మాదిగని,కోట్ల మరియరాజు మాదిగని,గౌరవ సలహాదారులుగా గూడూరి నవీన్ కుమార్ మాదిగని ఎన్నుకోవడం జరిగింది.

## వైసీపీ పాలనలో పేదల సొంతింటికలకు గ్రహణం

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో- కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్:** జగనన్న కాలనీ పేరిట ప్రతి దశలోనూ అంతులేని అవినీతి చోటు చేసుకుందని, పేదల కోసం కాలనీలు కావు.. ఊళ్లే నిర్మాణం చేస్తామని ప్రకటించిన వైసీపీ నాయకులు పేదల పేరు చెప్పి జేబులు నింపుకున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో– కన్వీనర్ పెంటేల బాలాజి ఆరోపించారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో దొంగలు పడ్డారని, లక్షలాది ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకపోయినా, పేదలు గృహప్రవేశాలు చేయకపోయినా 'ఇంటి' దొంగలు దోచుకున్నారని వెల్లడించారు.

**అస్మదీయులకు దోచిపెట్టారు..**

జగనన్న కాలనీల పేరుతో వైసీపీ ప్రభుత్వం పార్టీలోని కొంతమంది పెద్దలకు దోచి పెట్టేందుకే పథక రచన చేశారని బాలాజి విమర్శించారు.'నవరత్నాలు – పేదలకు ఇళ్ల నిర్మాణాలు' పథకంలో ఇంటి నిర్మాణానికి మూడు ఆప్షన్లు ఇచ్చారని. తొలి ఆప్షన్ కింద లబ్ధిదారులకు ప్రభుత్వమే సామాగ్రిని సరఫరా చేస్తుందని, కూలి ఖర్చును లబ్దిదారు భరించాలి. రెండో ఆప్షన్ కింద సామగ్రిని లబ్దిదా రులే తెచ్చుకుని ఇల్లు కట్టుకోవాలని, ఆ మాత్రం స్తోమత కూడా లేనివారికి మూడో ఆప్షన్ కింద ప్రభుత్వమే కాంట్రాక్టర్లతో ఇల్లు కట్టించి ఇస్తుందని నాడు సీఎం జగన్ ఘనంగా ప్రకటించారని గుర్తు చేశారు. ఈ మూడో ఆప్షన్ వైసీపీ నేతలకు కాసులు కురిపించిందని వివరించారు. ఇళ్ల నిర్మాణ స్థాయిని బట్టి ప్రభుత్వం లబ్దిదారుల కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయాల్సి ఉండగా ఇళ్ల నిర్మాణం పూర్తి కాకుండానే నిబంధనలు అతిక్రమించి, నిధులు విడుదల చేసేసిందని, కాంట్రాక్టర్ల ముసుగులో వైసీపీ పెద్దలకే లబ్ధి చేకూరిందని వెల్లడించారు. ఇలా కోట్ల రూపాయాల అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు.

## చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పని చేసిన కిషోర్ కు ఘన సత్కారం



**పొన్నూరు మేజర్ న్యూస్:** నెల్లూరు కోర్టు నందు ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా చేస్తూ గతంలో పొన్నూరు కోర్టులో ఎన్నో సంవత్సరాలుగా సూపరింటెండెంట్ గా తమ సేవలు అందించిన కోళ్ళపూడి కిషోర్ న్యాయశాఖ నుండి పదవి విరమణ చేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రుల స్థానిక శుభప్రదం ఫంక్షన్ హాల్ నందు గురువారం సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సౌమ్యుడు స్నేహశీలి అయిన కిషోర్ తన పదవీకాలంలో అనేక అవార్డులను అందుకున్నారని నిబద్ధతతో సేవను అందించారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, లయన్స్ క్లబ్ సభ్యులు, తనతో 1982 బీకాం చదివిన పూర్వ స్నేహితులు అందరు కిషోర్ ను ఘనంగా సన్మానించారు.

## తూర్పు పశ్చిమ మండలాల విధ్యాశాఖ అధికారిని అభినందించిన నోబుల్ టీచర్ అసోసియేషన్ సభ్యులు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** గుంటూరు తూర్పు, పశ్చిమ మండల విద్యాశాఖాదిగరిక ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బి. వి . రమణయ్య ను గురువారం మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కార్యాలయంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కమిటి సభ్యులు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యన్ టి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. హైమారా మాట్లాడుతు ఉపాధ్యాయుల ఇన్కమ్ టాక్స్ టిడిఎస్ లు వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ ఉపాధ్యాయుల యస్ ఆర్ లు అఫ్ డేట్ చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల బకాయిలు, ఏరియర్ బిల్స్ త్వరలో పూర్తి చేయాలని, కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎంఈఓ టి ఓ ఎస్ సమస్యలకు రెండు రోజుల్లో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్ టి ఏ జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.కె . అబ్బుల్ ఖల్ యన్. వి. జగదీష్ కుమార్ ఆర్థిక కార్యదర్శి జి. ఆంతోనిబాబు, సహాఅద్యక్షులు వి . సతీష్ కుమార్, ఎం. చంద్రశేఖర్ నగర అధ్యక్షులు పి . సాయి విశ్వనాథ్ నగరనాయకులు హరగోపాల్, శేఖర్ బాబు, యన్ . శ్రీనివాసరావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌పై వన్‌కేఎం అవగాహన ర్యాలి



**తెనాలి,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వన్ కేఎం వాక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో నందు పాల్గొన్న 11వ జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ శిరస్త్రాణం ధరించడం ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత అని తెలియజేశారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపినట్లయితే రూ.1000 వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు.ఈ ర్యాలీ నందు న్యాయమూర్తులు ఎం శ్రీధర్,ఏ.పవన్ కుమార్,పి.రాజశేఖర్,వన్ టౌన్ సిఐ పి.దశరథరామయ్య,ఎంవిఐ రాఘవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బేతాళ ప్రభాకర్, హరిదాసు గౌరీ శంకర్,న్యాయవాదులు ఖాదర హుస్సేన్, పిల్లి సుధాకర్ లీగల్ సర్వీసెస్ అద్దారిటీ సిబ్బంది మహబూబ్, విజయ్ పాల్గొని హెల్మెట్ తలకు బరువు కాదని కుటుంబ జీవితానికి "భరోసా' ఇస్తుందని అన్నారు.


సూర్య విలేకరులు కావలెను..

**ఉత్సాహవంతులైన యువతకు "నేటిదినపత్రిక సూర్య" ఆహ్వానం పలుకుతుంది. సమాజంలో పాతుకుపోయిన అవినీతిపై సాగుతున్న అక్షర సమరంలో భాగస్వాములు కండి. స్థానిక అంశాలపై అవగాహన కలిగి ఉండటంతో పాటు తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.**

కావాల్సిన సెంటర్లు..

**మాచెర్ల నియోజక వర్గం:** మాచర్ల RC ఇంఛార్జి,వెల్దుర్తి,దుర్గి, విజయపురిసౌత్.
**గురజాల నియోజకవర్గం:** పిడుగురాళ్ల RC, గురజాల, దాచేపల్లి, మాచవరం
**వినుకొండ నియోజక వర్గం:** వినుకొండ టౌన్, ఈపూరు, బొల్లాపల్లి.
**సత్తెనపల్లి నియోజకవర్గం:** సత్తెనపల్లిటౌన్, రాజుపాలెం, నేకరికల్లు, ముప్పాళ్ళ.
పెదకూరపాడు నియోజక వర్గం: పెదకూరపాడు, అమరావతి, బెల్లంకొండ, అచ్చంపేట.
నరసరావుపేట నియోజకవర్గం: నరసరావుపేట RC, నరసరావుపేట టౌన్, నరసరావుపేట రూరల్,రొంపిచర్ల.

**ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి.. 9394423456**


# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి

### తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**మంగళగిరి మేజర్ న్యూస్:** వైద్య చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు అన్ని విధాలా అవసరమైన వైద్య సేవలు అందించి వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ వైద్యాధికారులకు సూచించారు. గురువారం తాడేపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోని జనరల్ వార్డు, లేబర్ వార్డు , ల్యాబ్ పరీక్షలు నిర్వహించే గదులను పరిశీలించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ కు సంబంధించిన అన్ని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. వ్యాక్సిన్ రూమ్ నందు ఐ ఎల్ ఆర్ మరియు డీప్ ఫ్రీజర్ ను పరిశీలించారు. అన్ని విభాగాలకు సంబంధించిన వివరాలతో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఆరోగ్య పరీక్షలు అన్ని కూడా రోగులకు ఉచితంగా అందించాలన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా రోగులకు బయట పరీక్షలు చేయించరాదని హెచ్చరించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో గల గర్భిణీ లను గుర్తించి వంద శాతం నమోదు చేయాలన్నారు. వారికి ఐరన్ బిళ్ళలు , కాల్షియం బిళ్ళలు అందించి వాటిని వారు తప్పకుండా తీసుకునేటట్లు పర్యవేక్షించాలన్నారు. గర్భిణీ లకు సంబంధించిన హై రిస్క్ కేసులను ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి సజావుగా కాన్పులు జరిగేటట్లు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా మెటర్నల్ డెత్స్ జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో గుర్తించిన 54 మంది గర్భిణీలలో 26 మంది హై రిస్క్ కేసులు ఉన్నాయని డాక్టర్లు తెలిపినందున ఎప్పటికప్పుడు వారిని ప్రత్యేకంగా పరీక్షిస్తూ వారి సుఖ ప్రసవానికి అవసరమైన అన్ని చర్యలు పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఎన్ సి డి లో గుర్తించిన రక్తపోటు మరియు మధుమేహ వ్యాధి గ్రస్తులు ప్రతి నెల మందులు తీసుకునేలా పర్యవేక్షించాలన్నారు. ప్రత్యేక ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు నందు ఓ పి కు వచ్చిన వారిని ల్యాబ్ లో చేసిన పరీక్షలను ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు , కాన్పులు ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఎక్కువగా చేపట్టాలని సూచించారు. బయో మెడికల్ వేస్టేజీ ఎంఒయు ప్రకారం తీసుకువెళుతున్నారా లేదా అని ఆరా తీసి వాటి రికార్డులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనికి రానటువంటి మిగిలి పోయిన ఏదైనా వేస్టేజ్ ఎక్కువగా వుంటే మండల్ కండామినేషన్ కమిటీ తీర్మానం ద్వారా వేలం వేసి అమ్మకం ద్వారా వచ్చిన నగదును హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటి ఫండ్ కు జమ చేయాలని సూచించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ కు చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ఇక్కడ అందుతున్న వైద్య సేవలు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. రాత్రి పూట తప్పనిసరిగా నర్స్ , హెడ్ నర్స్ ఆరోగ్య కేంద్రంలో తప్పక అందుబాటులో వుండాలని తెలుపుతూ అవసరమైన పక్షంలో మెడికల్ డాక్టర్ కు వాకబు చేసి వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి డి ప్రాజెక్ట్ అధికారి డా. శ్రావణ్ బాబు , ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ అధికారులు డా. అనుషా , డా.శాంతి , తాడేపల్లి మండల తహశీల్దార్ టి.విజయ్ కుమార్ , డిప్యూటీ తహశీల్దార్ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పెదపలకలూరులో జనసేన పార్టి సభ్యత్వాలు ప్రారంభం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని 40 వ డివిజన్ పెదపలకలూరులో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను గురువారం జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు ప్రారంభించినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 40 వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, యువకులు అందరూ కలిసి సమిష్టిగా పని చేయాలని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసమే మొట్టమొదటిసారిగా జనసేనాని కోణిదెల పవన్ కళ్యాణ్ ఈ ఇన్సూరెన్స్ పథకాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ గుంటూరు పట్టణంలోని అన్ని డివిజన్ల కంటే మీరు ఎక్కువ సభ్యత్వాలు చేయాలని కార్యకర్తలనుద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టి 40 వ డివిజన్ అధ్యక్షుడు విన్నకోట మల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షులు అడపాల శివనాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కఠారి వెంకటగిరి, కార్యదర్శి షేక్ సోలార్ ముత్యం శ్రీనివాసరావు , నాగినేని సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## 21న నృసింహునికి ముత్యపు పందిర వాహన సేవ

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్:** గురు పౌర్ణమి సందర్భంగా ఈ నెల 21వ తేదీన మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహస్వామి వారికి ముత్యపు పందిరి వాహనోత్సవం నిర్వహిస్తున్నట్టు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి వార్లను ముత్యాల పల్లకీపై అధిష్టింపజేసి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవానికి ముత్యపు పందిరి దాత విజయవాడకు చెందిన యూవీ కన్స్ట్రక్షన్స్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత డాక్టర్ అంగా ఉపేంద్ర వర్మ శాశ్వత కైంకర్యపరులుగా వ్యవహరిస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఉత్సవం సందర్భంగా పలు సాంస్కృతి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. కాగా, ఈ ఏడాది స్వామి వారికి వరుసగా మూడవ సంవత్సరం ముత్యపు పందిరి వాహన సేవ నిర్వహిస్తున్నారు. గతేడాది గురుపౌర్ణమి రోజున 1360 మందికి పైగా సభ్యులతో కూడిన 30 బృందాలు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సంప్రదాయ, సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సతోపాటు మరెన్నో రికార్డులను సొంతం చేసుకుంది.

# వివా విద్యార్థులకు " ఐ.బి.ఎమ్ స్కిల్స్ బిల్డ్ ప్రోగ్రామ్"




**పెదకాకాని మేజర్ న్యూస్ :** భవిష్యత్ నైపుణ్యాల పెంపు, అధునాతన సాంకేతికతను విద్యార్థులకు అందించేందుకుగాను ప్రఖ్యాత ఐ.బి.ఎమ్ (ఇంటర్నేషనల్ బిజినెస్ మెషీన్స్ కార్పొరేషన్) భాగస్వామ్యంతో ఎడ్యునెట్ ఫౌండేషన్ నిర్వహించు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ "ఐ.బి.ఎమ్ స్కిల్స్ బిల్డ్ ప్రోగ్రామ్" ను వివా ది స్కూల్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన స్టూడెంట్ ఓరియేషన్ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఎడ్యుటెక్ శిక్షణాధికారి అశ్విన్కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్విన్ కుమార్ మాట్లడుతూ ఐ.బి.ఎమ్ స్కిల్ బిల్డ్ ప్రోగ్రామ్ విద్యార్థులలో ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు మంచి వేదిక అని అన్నారు. ఈ ప్రోగ్రామ్ ద్వారా కమ్యూనికేషన్, ప్రోగ్రామింగ్, సమస్య పరిష్కార, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించు కొనవచ్చని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ నందు ప్లస్ 1, ప్లస్2 విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటింటి సాంకేతిక అంశాలలో 5 నుండి 12వ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నందు వివా ది స్కూల్ ఉన్న ఒప్పందంలో భాగంగా సంవత్సరకాలం పాటు డిజిటల్ శిక్షణను అందిచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎలి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్. సరళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.